ఫైర్ సేఫ్టీ ఉత్తదే!

ఉమ్మడి జిల్లాలోని పలు ప్రైవేట్ దవాఖానలు భయపెడుతున్నాయి. ఫైర్ సేఫ్టీ నిబంధనలపై నీళ్లు చల్లుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. 'ఫైర్ సేఫ్టీ' చట్టంలో ఉన్న లొసుగులను అవకాశంగా తీసుకొని కనీస రక్షణ చర్యలకు సైతం మంగళం పాడుతున్నాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే సమాధానం చెప్పుకోలేని స్థితి ఏర్పడుతుందంటూ యంత్రాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చట్టాన్ని యథాతథంగా తీసుకోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడగా, ఈ మేరకు అందులోని లోపాలను ఉన్నతాధికారులకు గతంలోనే నివేదించింది. కీలకమైన హాస్పిటళ్లకు నిబంధనలు తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే విపత్కర పరిస్థితుల్లో తీవ్ర ప్రాణ నష్టం జరిగే ప్రమాదముంటుంది.

రక్షణ చర్యలు పట్టని పలు ప్రైవేట్ దవాఖానలు!

- చట్టంలో లొసుగులతో నిబంధనలకు నీళ్లు
- ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణహానే
- కనీస చర్యలు లేవంటున్న ఫైర్ అధికారులు
- లోపాలపై గతంలోనే ఉన్నతాధికారులకు నివేదిక
- తాజాగా దవాఖానల్లో తనిఖీలు

జగిత్యాల, డిసెంబర్ 21(నమస్తే తెలంగాణ): ప్రైవేట్ దవాఖానలు నిబంధనలకు నీళ్లు వదులుతున్నాయి. ప్రైవేట్ దవాఖానల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే, ప్రాణహాని మినహా తప్పించుకునే అవకాశాలు లేవంటున్నారు అగ్నిమాపక దళ అధికారులు. ఫైర్ సేఫ్టీ చట్టంలో చోటు చేసుకున్న చిన్న లొసుగును ఆధారం చేసుకొని పలు దవాఖానలు ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్ కోసం కనీసం దరఖాస్తు చేసుకోవడం లేదని పేర్కొంటున్నారు. గతంలో ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలోని డయాలిసిస్ యూనిట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 24 మంది మృతిచెందారు. గుజరాత్‌లోని ప్రైవేట్ దవాఖానలో ఆరుగురు చనిపోయారు. ఢిల్లీలోనూ ప్రమాదం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, వరంగల్‌లాంటి నగరాల్లోని దవాఖానల్లోనూ చోటు చేసుకున్న అత్యంత విషాదకరమైన దుర్ఘటనలు దేశవ్యాప్తంగా ప్రజల మనసులను కలిచివేశాయి. దవాఖానల్లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం నేపథ్యంలో మన వద్ద ఉన్న దవాఖానల పరిస్థితి ఏంటి..? అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించే మార్గాలు దవాఖానల్లో ఉన్నాయా..? అసలు ఫైర్‌సేఫ్టీని పాటిస్తున్నారా..? అన్న విషయాన్ని ఆరా తీయగా, ఆశ్చర్యకరమైన, భయాందోళన కలిగించే అంశాలు తెలిశాయి. మన వద్ద ఉన్న ప్రైవేట్ దవాఖానల్లో అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో రక్షించే ఫైర్‌సేఫ్టీ అంశాలు కాదు కదా..? కనీసం ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్‌ను సైతం ప్రైవేట్ దవాఖానలు తీసుకోవడం లేదని తెలిసింది. సర్టిఫికెట్ పొందని, దవాఖానలు ఇక ఫైర్ సేఫ్టీ చర్యలు తీసుకోవడం అసంభవమనే అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఫైర్‌సేఫ్టీ చట్టంలో ఉన్న చిన్న లొసుగు ప్రైవేట్ దవాఖానలకు ఒక అవకాశంగా మారిందని అగ్నిమాపక దళ అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఫైర్‌సేఫ్టీ చట్టం ఏం చెబుతుందన్న వివరాలిలా ఉన్నాయి.

ఇబి 1999 ఫైర్‌సేఫ్టీ చట్టం

1999 ఫైర్‌సేఫ్టీ చట్టంలోని సెక్షన్ 13 పలు నిబంధనలను పేర్కొంటుంది. 15 మీటర్లకు పైగా ఎత్తున ఉన్న వ్యాపార సంబంధమైన భవనాలు (బహుళ అంతస్తుల భవనాలు) విధిగా ఫైర్ సేఫ్టీకి సంబంధించిన అనుమతిని తీసుకోవాల్సి ఉంటుంది. అంతకు లోపు ఎత్తున్న భవనాలు ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తీసుకోవాల్సిన అవసరం లేదు. ఇక గృహ సంబంధమైన నిర్మాణాలకు సంబంధించి 18 మీటర్లకు పైగా ఎత్తున్న బహుళ అంతస్తుల భవనాలకు సర్టిఫికెట్ తీసుకోవాలని పేర్కొంటుంది. అంతకు తక్కువ ఎత్తులో ఉన్న భవనాలకు అవసరం లేదని పేర్కొంటుంది. అయితే సినిమా థియేటర్లు, పాఠశాలలకు సంబంధించిన భవనాలకు మాత్రం విధిగా ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్‌ను తీసుకోవాలనే నిబంధనను చట్టం పేర్కొంటున్నది. చట్టంలో ఉన్న లొసుగు ఇక్కడ స్పష్టంగా కనిపిస్తున్నది. బహుళ అంతస్తుల భవనాల్లో ప్రైవేట్ దవాఖానలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్, కరీంనగర్ లాంటి పెద్ద నగరాల్లో మాత్రమే పదిహేను మీటర్ల కంటే ఎత్తున్న భవనాల్లో ప్రైవేట్ దవాఖానలు నడుస్తున్న నేపథ్యంలో వారు మాత్రమే ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తీసుకుంటున్నా, మధ్యతరగతి నగరాల్లో దవాఖానలు అనుమతిని తీసుకోవడం లేదు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి లాంటి పట్టణాల్లో రెండు, నాలుగు, ఐదు అంతస్తుల భవనాల్లో ప్రైవేట్ దవాఖానలు నిర్వహిస్తున్నా ఒకటి రెండు దవాఖానలు మాత్రమే సర్టిఫికెట్లు పొందాయి. 95 శాతం దవాఖానలకు సర్టిఫికెట్లు లేవు. అలాగే ఫైర్ సేఫ్టీ చర్యలను సైతం వారు నిర్మాణాల్లో చేపట్టలేదు.

ఫైర్‌సేఫ్టీ చట్టం చెబుతున్న నిబంధనలు

దవాఖానలు, బహుళ అంతస్తుల భవనాల్లో ఫైర్ సేఫ్టీ అనుమతిని పొందడంతో పాటు, కొన్ని కీలకమైన ఫైర్‌సేఫ్టీ చర్యలను తీసుకోవాలని నిబంధనలు పేర్కొంటున్నాయి. బహుళ అంతస్తుల భవనం విస్తీర్ణాన్ని బట్టి నీటి వసతిని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. భవనం పై భాగంలో ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను విధిగా నిర్మించాలి. అలాగే గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక సంప్‌ను నిర్మించాల్సి ఉంటుంది. పెద్ద భవనాలకు లక్ష లీటర్స్ ట్యాంక్‌ను, రెండు లక్షల లీటర్ల ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలి. చిన్న భవనాల్లో అయితే పది వేల లీటర్ల లోయర్ సంప్‌ను, ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించాలని నిబంధన చెబుతున్నది. దాంతోపాటు ఎలక్ట్రికల్ పంప్స్, డీజిల్ పంప్స్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అలాగే డౌన్ కమ్మర్, హోఫ్ రీల్స్‌ను ఏర్పాటు చేయాలి. దీంతో పాటు భవనంలో ఫైర్ అలారం, ఫైర్ డిటెక్షన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. పెద్ద భవనాలు, నగరాల్లో అయితే ఫైర్‌సేఫ్టీ కోసం స్ప్రింక్లర్స్‌ను వినియోగించుకోవాలని నిబంధనలు పేర్కొంటున్నాయి.

మచ్చుకైనా కానరాని ఏర్పాట్లు

ప్రైవేట్ దవాఖానల్లో మచ్చుకు సైతం ఫైర్‌సేఫ్టీ ఏర్పాట్లు కనిపించడం లేదు. అసలు ఫైర్ సేఫ్టీకి సంబంధించిన అనుమతులు అవసరం లేకపోవడంతో నిర్వాహకులు సైతం ఏర్పాట్లను పట్టించుకోవడం లేదు. ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు పొందడానికి పెద్దగా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకపోయినా, నిబంధనలు కొంత కఠినతరంగా ఉండడంతో ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇక 'బహుళ అంతస్తులు', 'పదిహేను మీటర్ల ఎత్తు' అన్న నిబంధనతో దవాఖానలు పూర్తి యథేచ్ఛగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

చట్టంలోని లొసుగులపై నివేదిక

'ఫైర్‌సేఫ్టీ చట్టంలో చోటు చేసుకున్న చిన్నపాటి లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రైవేట్ దవాఖానలు ఫైర్ సేఫ్టీ నుంచి తప్పించుకుంటున్నాయి. భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే సమాధానం చెప్పుకోలేని స్థితి ఏర్పడుతుందంటూ' దిగువస్థాయి అధికారులు ఉన్నతాధికారులకు గతంలోనే నివేదికలు పంపించారు. ఆంధ్రప్రదేశ్ చట్టాన్ని తెలంగాణకు అన్వయించుకునే క్రమంలో ఉత్పన్నమయ్యే సమస్యలను సైతం తమ నివేదికలో పేర్కొన్నారు. సినిమా థియేటర్లు, పాఠశాలలను నిబంధనల్లో పొందుపర్చిన డ్రాఫ్టర్స్, కీలకమైన ఆస్పత్రులను అందులో పొందుపర్చకపోవడం సరికాదన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని దవాఖానల నిర్వాహకులు తప్పించుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా చట్టంలోని చిన్న లొసుగును తొలగించాలని పేర్కొన్నారు.

తనిఖీలు ప్రారంభం

ప్రైవేట్ దవాఖానల్లో ఫైర్‌సేఫ్టీ ఏర్పాట్లు ఎలా ఉన్నాయో..? పరిశీలించాలన్న ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది దవాఖానల్లో తనిఖీలు చేస్తున్నారు. ఇప్పటికే జగిత్యాల జిల్లాలోని రెండుమూడు దవాఖానల్లో ఫైర్‌సేఫ్టీ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఫైర్‌సేఫ్టీ అధికారి కృష్ణకాంత్ మాట్లాడుతూ, రాష్ట్ర అవతరణ అనంతరం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ చట్టాన్ని యథాతథంగా తీసుకోవడం కొన్ని దవాఖానలకు వరంగా మారిందని అభిప్రాయపడ్డారు. మూడు నాలుగు అంతస్తుల భవనాల్లో కొనసాగే ప్రైవేట్ దవాఖానల్లోనూ ఫైర్ సేఫ్టీలు అవసరమని, అయితే దాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. దవాఖానల్లో వైద్యం కోసం వచ్చేవాళ్లే అధికంగా ఉంటారని, ఒక వేళ అగ్నిప్రమాదం జరిగితే వారిని రక్షించడం కష్టంతో కూడుకున్న పని అని చెబుతున్నారు. పాఠశాలలు, సినిమా థియేటర్ల లాగే దవాఖానలను సైతం విధిగా ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్ పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో ప్రైవేట్ దవాఖానల్లో సిలిండర్స్ అమర్చిన విధానాన్ని, వాటి రక్షణ పద్ధతులను పరిశీలిస్తున్నట్టు చెబుతున్నారు. అలాగే విద్యుత్ ఎర్తింగ్ పద్ధతి, హైడ్రెన్స్‌ను దవాఖాన వైశాల్యానికి అనుగుణంగా అమర్చారా..? లేదా..? అన్న అంశాలను గుర్తిస్తున్నట్టు వివరించారు.

మెరుగైన సేవలు అందించాలి : ఆర్ఎం

కరీంనగర్ తెలంగాణచౌక్, డిసెంబర్ 21 : ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆర్టీసీ ఆర్ఎం బీ రాజు సూచించారు. శనివారం బస్టాండ్ అవరణలోని డిపో-1ను ఆయన పరిశీలించారు. డీఎం విజయమాధురి, అసిస్టెంట్ డిపో మేనేజర్ హిమబిందు సిబ్బంది ఆయనకు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. డిపో పరిసరాల ప్రాంతాలను ఆర్ఎం పరిశీలించి తగు సూచనలు చేశారు అనంతరం బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును
మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:26 Yrs, 6 Ft, B.Tech., MS, SWE, USA, 200K P/A, 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి:26 Yrs, 5'9", M.Tech, IIT, Sr.Design Engineer, Bangalore, 27 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★క్షత్రియ:28 Yrs, 5'10", B.Tech, SWE, Hyd, 20 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★కాపు:28 Yrs, 5'10", B.Tech., (NIT) SWE, Bangalore, 30 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★మున్నూరుకాపు:27 Yrs, 5'8", B.Tech, SWE, Hyd, 18 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★గౌడ్:28 Yrs, 6 Ft, B.Tech, Own Business, Hyd, 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★నాయీబ్రాహ్మిణ్: 28 Yrs, 5'7", B.Tech, SWE, Hyd, 25 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★హిందూ-మాల: 28 Yrs, 5'11', B.Tech., SWE, Hyd, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★ హిందూ-మాదిగ: 27 Yrs, 5'9", B.Tech, SWE, Hyd, 60,000/- PM గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229

★ 2nd Match-రెడ్డి:34Yrs, 5'10", B.Tech., SWE, Hyd, 14 Lakhs P/A 10 Cr. ప్రాపర్టీ గల వరునికి వధువు కావలెను. 9030315599

వరుడు కావలెను

★ రెడ్డి:26 Yrs, 5'6", B.Tech, MS, USA, SWE, 140K P/A, 30 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. (Now in India) 9030315599

★రెడ్డి:25 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 15 Lakhs P/A, 15 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★కాపు:24 Yrs, 5'5", B.Tech., SWE, 20 Lakhs, Well Settled గల వధువుకు వరుడు కావలెను. 9701960229

★మున్నూరుకాపు:26 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★గౌడ్:24 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 21 Lakhs P/A గల వధువుకు వరుడు కావలెను. 9248064777

★యాదవ:25 Yrs, 5'4", B.Tech SWE, Hyd, 70,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★Caste No Bar:26 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 27 Lakhs P/A, Well Settled (Only Dauther) వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★Hindu-మాల: 27 Yrs, 5'3" B.Tech, Sr. Design Engineer, Bangalore, 20 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★Hindu-మాదిగ: 26 Yrs, 5'4", M.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444

★మున్నూరుకాపు-Caste No Bar-2nd Match: 38 Yrs, 5'3", MBA, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

వేదికలు

★ప్రీ: అన్ని కులముల/మొదటి/రెండవ/లేటు...వధువు/వరుల వివాహ సంబంధములకై మీ ఫొటో, బయోడేటా, మా వాట్సాప్ నెంబరు (9291503949)కు పంపించగలరు. "మా సేవ" మ్యారేజ్ బ్యూరో (Since 1998) Ph: 9291503949

★ Sri Shakti Ganesh Marriage Bureau. Events,Catering (ALL HINDU CASTES) Ph: 7095422426, 9705490653

వధువు కావలెను

★CASTE NO BAR:46 Years, Divorced, 5'5", Finanacially Well Settled, Working in MNC, Monthly Salary Rs.1,50,000/- Looking Bride for Suitable decent Family. Direct: 9696756789

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

రిలే దీక్షలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నాయకులు

రాష్ట్రంలో పోలీస్ పాలన

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, డిసెంబర్ 21: రాష్ట్రంలో కొనసాగేది ప్రజాపాలన కాదని, పోలీస్ పాలన నడుస్తున్నదని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన 420హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని టీబీజీకేఎస్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం రెండో రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ, రేవంత్‌రెడ్డి సర్కార్ కేవలం రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు దిగుతున్నదని మండిపడ్డారు. లగచర్లలో భూములు ఇవ్వనందుకు రైతులపై కేసులు పెట్టడం, అనారోగ్యంతో ఉన్న రైతులకు సంకెళ్లు వేయడం సిగ్గు పడాల్సిన విషయం అని చెప్పారు. రాబోయే కాలంలో రేవంత్ సర్కారుకు ప్రజాకోర్టులో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేసే వరకు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ అముల నారాయణ, కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మూల విజయారెడ్డి, గోపు ఐలయ్య యాదవ్, నూతి తిరుపతి, రాకం వేణు, మెడి సదయ్య, జిట్టవేన ప్రశాంత్, సింహాచలం రత్నాకర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, జక్కుల తిరుపతి, పోశం, కోల సంతోశ్, అడప శ్రీనివాస్, బాసంపెల్లి జడ్సన్, నీరటి శ్రీనివాస్, పల్లి రమేశ్, శంకర్‌గౌడ్, శ్రావణ్ చింటూ, కోడి రామకృష్ణ, వెంకటేశ్, ఓదెలు, రాజు, కిరణ్, నాగరాజు, సారయ్య నాయక్, రాములు, శాంతలక్ష్మి ఉన్నారు.

రాజన్న ఆలయం ఎదుట నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

హామీ ఏమైంది సీఎం గారు?

వేములవాడలో సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

వేములవాడ, డిసెంబర్ 21: 'హన్మకొండ బహిరంగ సభ ద్వారా తమకు ఇచ్చిన ఉద్యోగాల రెగ్యులరైజ్ హామీ ఏమైంది సీఎం గారు?' అంటూ సమగ్ర శిక్షా ఉద్యోగులు ప్రశ్నించారు. శనివారం వేములవాడ రాజన్న ఆలయం ఎదుట నిరసన తెలిపారు. నంది కమాన్ నుంచి వేములవాడ మూలవాగు వంతెన వద్దకు పాదయాత్రగా చేరుకొని, అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం రాజన్న ఆలయానికి చేరుకుని నిరసన తెలిపి మాట్లాడారు. కనీసం పే స్కేల్ అయినా అమలయ్యేలా రేవంత్‌రెడ్డి మనసు మార్చాలని రాజన్నను వేడుకున్నట్టు తెలిపారు. నిరసనలో జేఏసీ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఇప్పపూల దేవయ్య, ఉపాధ్యక్షులు నరేందర్, శ్రీనివాస్, సభ్యులు జయలక్ష్మి, తుమ్మ రాజేందర్, వెంకట సాయి, జాగిరి శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, నగేశ్, నీరజ, శ్యామల, పావని, లింగవ్వ, స్వప్న పాల్గొన్నారు.

నేతన్న ఆత్మహత్యలకు ప్రభుత్వానిదే బాధ్యత

- ఉపాధి లేక సిరిసిల్ల.. ఉరిసిల్లగా మారుతున్నా పట్టించుకోరా..?
- సర్కారుపై తిరుగుబాటు తప్పదు
- పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పవర్‌లూం వర్కర్స్ యూనియన్ నాయకులు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్21(నమస్తే తెలంగాణ): సిరిసిల్ల నేతన్నల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల ఉరిసిల్లగా మారుతున్నా చోద్యం చూస్తున్న సర్కారుపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. నేతన్నల ఆత్మహత్యలు నివారించాలని ముద్రించిన పోస్టర్లను సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఆవిష్కరించి, మాట్లాడారు. ఉపాధి లేక, ఆర్థిక ఇబ్బందులు తాళలేక రెండు రోజుల్లోనే ఇద్దరు కార్మికులు బలవన్మరణానికి పాల్పడడం బాధాకరమన్నారు. వరుస ఆత్మహత్యలకు ప్రభుత్వ విధానాలే కారణమని, నివారణకు ఎలాంటి చొరవ చూపడం లేదంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వం కల్పించిన బతుకమ్మ చీరల ఉపాధితో పదేండ్ల పాటు సంక్షేమం వైపు పయనించిందన్నారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఉపాధిలేక కార్మిక కుటుంబాలు రోడ్డునపడుతున్నాయని, పనిలేక పోతే కార్మికులు ఎట్లా బతుకుతారని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రోత్సాహం లేక, పని లేక కార్మికులు చనిపోతుంటే, వాటిని వక్రీకరిస్తూ చేనేత జౌళిశాఖ అధికారులు ప్రకటనలు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిలేక పోవడం వల్లే తాను చనిపోతున్నానంటూ కార్మికుడు మరణ వాంగ్మూలం రాసిన ఉత్తరాలు అధికారులకు కనిపించడం లేదా అంటూ నిలదీశారు. నేతన్నల ఆత్మహత్యలపై అవాస్తవాలతో ప్రకటనలు చేస్తే సహించేది లేదన్నారు. ఇప్పటి దాక ఎన్నో చేశామంటూ చెప్పుకుంటున్న ప్రభుత్వం కార్మికులకు ఉపయోగ పడే పనులు ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. వర్కర్‌టూ ఓనర్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, చీరల ఆర్డర్లు, తదితర పనులు ఇచ్చి కార్మికులకు రోజుకు రూ.వెయ్యి వచ్చేలా ఉపాధి కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న యారన్ సబ్సిడీ వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం ఇస్తామన్న ఆర్డర్లకు పవర్‌లూం అనుబంధ రంగాల కార్మికులకు 10శాతం సబ్సిడీ వర్తింప చేయాలన్నారు. కార్మికులకు పని కల్పించి, ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలని, లేదంటే 'చలో హైదరాబాద్' చేపడుతామని హెచ్చరించారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, సీఐటీయూ నాయకులు అన్నల్‌దాస్ గణేశ్, వార్పిన్ యూనియన్ నాయకులు సిరిమల్ల సత్యం, కుమ్మరికుంట కిషన్, రమేశ్ చంద్ర, గణేశ్, మచ్చ వేణు, బూట్ల వెంకటేశ్, బెజిగం సురేశ్, పాల్గొన్నారు.

ఏనుగు రవీందర్ రెడ్డిని బైండోవర్ చేసి తహసీల్ ఆఫీస్‌కు తీసుకెళ్తున్న పోలీసులు

ఎన్నిసార్లు నిర్బంధించినా వెనక్కి తగ్గేదిలేదు

- ప్రజా సమస్యలపై పోరాటం ఆగదు
- కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి

చొప్పదండి, డిసెంబర్21: తనను ఎన్నిసార్లు నిర్బంధించినా, ఇబ్బందులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదని, ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఆపేది లేదని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం చొప్పదండి తహసీల్ ఆఫీస్‌లో ఆయనను పోలీసులు బైండోవర్ చేయగా, ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యమ కాలంలో తనపై ఉన్న అన్ని కేసులను చూపుతూ, ఆరు నెలల దాకా ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనవద్దని బైండోవర్ చేయడాన్ని ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా కక్షసాధింపు చర్యలకు దిగడం సరికాదని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో ఉద్యమ సమయంలో శాంతియుతంగానే ఉద్యమించామని గుర్తు చేశారు. రాబోయే కాలంలో కూడా శాంతియుత మార్గంలోనే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనుకడుగు వేసే పరిస్థితే లేదని స్పష్టం చేశారు. ప్రాణం ఉన్నంత వరకు ప్రజల సమస్యలపై కొట్లాడుతామని తెలిపారు. రెండు నెలల క్రితం చొప్పదండి మండల కేంద్రంలో రైతుల కోసం ధర్నా చేస్తే తనను పోలీసులు అరెస్టు చేసి ఠాణాలో వదిలి పెట్టారని, మళ్లీ అదే రోజు కావాలని కరీంనగర్‌లో అరెస్టు చేసి అర్ధరాత్రి రెండు గంటల వరకు తిప్పి తిప్పి జడ్జి ముందు హాజరు పరిచారని గుర్తు చేశారు. అడ్వకేట్ వచ్చి జడ్జి ముందు మాట్లాడడంతో స్పందించి బెయిల్ మంజూరు చేశారని, అయినా సంతృప్తి చెందని కాంగ్రెస్ నాయకత్వం వ్యక్తిగతంగా ఏదో సాధించాలని కుట్ర చేస్తున్నదని ఆరోపించారు.

రాజన్న ఆలయం ఎదుట నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

హామీ ఏమైంది సీఎం గారు?

వేములవాడలో సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

వేములవాడ, డిసెంబర్ 21: 'హన్మకొండ బహిరంగ సభ ద్వారా తమకు ఇచ్చిన ఉద్యోగాల రెగ్యులరైజ్ హామీ ఏమైంది సీఎం గారు?' అంటూ సమగ్ర శిక్షా ఉద్యోగులు ప్రశ్నించారు. శనివారం వేములవాడ రాజన్న ఆలయం ఎదుట నిరసన తెలిపారు. నంది కమాన్ నుంచి వేములవాడ మూలవాగు వంతెన వద్దకు పాదయాత్రగా చేరుకొని, అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం రాజన్న ఆలయానికి చేరుకుని నిరసన తెలిపి మాట్లాడారు. కనీసం పే స్కేల్ అయినా అమలయ్యేలా రేవంత్‌రెడ్డి మనసు మార్చాలని రాజన్నను వేడుకున్నట్టు తెలిపారు. నిరసనలో జేఏసీ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఇప్పపూల దేవయ్య, ఉపాధ్యక్షులు నరేందర్, శ్రీనివాస్, సభ్యులు జయలక్ష్మి, తుమ్మ రాజేందర్, వెంకట సాయి, జాగిరి శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, నగేశ్, నీరజ, శ్యామల, పావని, లింగవ్వ, స్వప్న పాల్గొన్నారు.

టోల్‌ఫ్రీకి కాల్ చేస్తే ₹9.80 లక్షలు మాయం

- నంబర్‌లో ఒక అంకె మిస్ చేయడంతో సైబర్ నేరస్తులకు ఫోన్ కాల్
- ఓటీపీ చెప్పడంతో భారీ మోసం
- కొడిమ్యాలలో ఆలస్యంగా వెలుగులోకి ఘటన

గంగాధర, డిసెంబర్ 21: పోగొట్టుకున్న తన ఏటీఎం బ్లాక్ చేయించడం కోసం టోల్ ఫ్రీ నంబర్‌కు బదులు మరో నంబర్‌కు కాల్ చేసి సైబర్ నేరస్తులకు చిక్కాడు. ఈ విషయం తెలియక ఓటీపీ నంబర్లు చెప్పి ₹9.80లక్షలు పోగొట్టుకొని లబోదిబో మంటున్నాడు. బాధితుడి కథనం ప్రకారం.. కొడిమ్యాల మండలానికి చెందిన శ్రీనివాస్‌కు కరీంనగర్ జిల్లా గంగాధర యూనియన్ బ్యాంకులో ఖాతా ఉంది. అయితే శ్రీనివాస్ ఇటీవల తన ఏటీఎం కార్డును పోగొట్టుకున్నాడు. ఈ నెల 5న యూనియన్ బ్యాంకుకు